# మహావాక్యోపనిషత్తు

**1. తమేవం విద్యానమృత ఇహ భవతి, నాన్య, పంథా అయనాయ విద్యతే**

పరమాత్మను తెలిసికొనిన విజ్ఞుడు ఈ ప్రపంచమున అమృతుడగుచున్నాడు. ఇట్లు భగవంతుని తెలిసికొనుట తప్ప మోక్షమునకు మరియొక మార్గము లేదు.

**2. సో2హ మర్కః పరంజ్యోతి రర్క జ్యోతి రహం శివః**
**ఆత్మజ్యోతి రహం శుక్రః సర్వ జ్యోతి రసావదోమ్**

నేను సూర్యుడను, నేను పరంజ్యోతిని, నేను ఆత్మజ్యోతిని, నేను తేజోవంతమైన పవిత్రజ్యోతిని. నేను ఓంకార స్వరూపుడను.